అనుభవాలు
అతడికి నేర్పిన
జీవిత సత్యం?

# జీవితం మైనస్ అనుభూతి

ఆకునూరి
మురళీకృష్ణ
కథ

డబ్బు!

డబ్బు అనే పదానికి అసలు అంత ఆకర్షణ శక్తి ఎలా వచ్చిందో తెలీదు కానీ అది ఎక్కడ ఏ రూపంలో వున్నా ఇట్టే ఆకర్షిస్తుంది. ప్రపంచంలో వున్న ఏ సుఖాన్ని అనుభవించాలన్నా ముందర కావల్సింది డబ్బే ... బహుశా అందుకే ఆ పదానికి అంత ఆకర్షణ శక్తి వచ్చి వుంటుంది.

రోడ్డుమీద హడావిడిగా నడిచి వెళ్లిపోతున్నవాడల్లా ఆగాడు సుబ్బారావు.

"ఆ పుస్తకం ఎంత" ఫుట్‌పాత్‌మీద సెకండ్ హ్యాండ్ పుస్తకాలు పెట్టుకుని అమ్మే కుర్రాడ్ని అడిగాడు, ఆగి.

"రూపాయి పావలా"

సుబ్బారావు ఆ పుస్తకాన్ని చేతుల్లోకి తీసుకున్నాడు.

మాసిపోయిన అట్టమీద ఆకర్షణీయంగా రాయబడిన అక్షరాలు... 'డబ్బు సంపాదించడం ఎలా?' అన్న పుస్తకం ఖరీదు రూపాయి పావలా?! పుస్తకం పేజీలు తిరగేశాడు సుబ్బారావు. అప్పటిదాకా రోడ్‌మీద వుండడంవల్ల పుస్తకంలో పేరుకుపోయిన దుమ్ము బయటకు రాలింది.

మరో సందర్భంలో అయితే ఆ పుస్తకాన్ని అక్కడే ఏ టీస్టాల్‌లోనో పార్కులోనో కూర్చుని ఏకబిగిన చదివేసేవాడే... కానీ ఇప్పుడు ఇంటిదగ్గర ఆ రోజే కాపురానికొచ్చిన భార్య సుందరి ఎదురుచూస్తూంటుంది.

అందుకే బస్ క్యాచ్ చేయడానికి బయలుదేరాడు తొందరగా ఇల్లుచేరుకోవాలన్న ఆత్రంతో.

a b a



ఇల్లంటే... అదేం పెద్ద నాలుగు గదులున్న డాబా ఇల్లు కాదు. బాచిలర్స్ వుండే రెండు రేకుల షెడ్లని ప్రక్కప్రక్కన వేసి రెండింటి మధ్యా ఓ చెక్క పార్టిషన్ పెడితే వాళ్ల ఇల్లయింది. ఒకటి బెడ్రూం, ఇంకోటి వంటగది.

మనిషికి ఆ రెండు అవసరాలు తప్ప ఇంకేం లేనట్లు ఆ ఇంటిని చూస్తే సుందరికి

మొదట నచ్చలేదు. కానీ మనసులోనే సర్దుకుపోయింది సుబ్బారావు కోసం. సుబ్బారావు ఆమెకి మేనత్త కొడుకు. రెండు వైపుల వాళ్లనుంచీ సపోర్ట్ వుండడంతో లైసెన్స్డ్ ప్రేమాయణం కొనసాగించి చివరికి పెళ్లి చేసుకున్నారు.

మూడునెలల విరహం తర్వాత ఆరోజే కాపురాని కొచ్చింది సుందరి. దోసిలితో బొండుమల్లలు తీసి పరుపుమీద జల్లింది సుందరి.

దండ కట్టిన మల్లెల్ని వదులుగా వేసుకున్న జడలో పెట్టుకుంది. గదంతా మల్లెల వాసన గుప్పుమంటోంది.

సుబ్బారావు పక్కనే బాత్రూం అనబడే ఇంకో రేకుల షెడ్‌లో స్నానం చేస్తున్నాడు.

సుందరికి చాలా థ్రిల్లింగ్‌గానూ, ఉద్వేగంగానూ వుంది.

పెళ్లయిన మూడోనాడు పల్లెటూర్లో తమ పెంకుటింటిలో గడిపిన మొదటిరాత్రి ఆమెకి మొదటిరాత్రిలా లేదు.

ఇంటినిండా జనం... తలుపుకి గొళ్లెం సరిగ్గా లేదని తనకి మాత్రమే తెల్సు. అందుకే భయంభయంగా గడిపింది రాత్రంతా.

ఇక్కడ... ఇంకెవ్వరూ లేకుండా గదిలో తలుపులు బిగించుకుని తనూ బావే... అన్న ఊహతోనే ఆమె గుండెలు బరువెక్కుతున్నాయి.

సుబ్బారావు స్నానం పూర్తయ్యేలోపల ఇద్దరికి కిళ్లీలు తయారుచేసింది. భోజనం అయ్యేదాకా సుబ్బారావుని ఆ గదిలోకి రానివ్వలేదు.

సరిగ్గా గంట తర్వాత... ఒకళ్లకి మాత్రమే సరిపోయే బూరుగుదూది పరుపుమీద ఇద్దరూ ఎంతో సౌకర్యంగా పడుకుని వున్నారు.

మల్లెలు మెత్తగా నలిగిపోతున్నాయి వాళ్ల శరీరాలకింద. నువ్వు ఏ చీర కట్టుకుంటే అందంగా వుంటావో చెప్పమంటూ నా ప్రాణాలు తీసేదానివి గుర్తుందా?''

''ఊఁ'' అతని వీపుని పెనవేసుకున్న తన చేతుల్ని ఒకదానికొకటి తాకించడానికి ప్రయత్నం చేస్తూ అంది సుందరి.

''ఇదుగో ఈ రవికలేని చీరలో చాలా అందంగా వున్నావోయ్'' గుండెల మధ్య నాలుకతో రాస్తూ అన్నాడు సుబ్బారావు.

అతని వీపుమీద చిన్నగా గిల్లింది.

అతను మరింత ముందుకి వంగేడు.

వీపుకింద ఏదో గుచ్చుకున్నట్లయి చేత్తో తడిపింది సుందరి... పుస్తకం. అతని పుస్తకాల పిచ్చిని తిట్టుకుంటూ దాన్ని పరుపుకిందికి తోసేసింది. అది సాయంత్రం సుబ్బారావు కొన్న 'డబ్బు సంపాదించడం ఎలా?' అన్న పుస్తకం. మళ్లీ మల్లెలు మెత్తగా నలిగిపోసాగాయ్ వాళ్ల శరీరాల్ కింద.

''కొన్ని కొన్ని అనుభూతుల్ని డబ్బుతో కొలవలేం'' అనుకున్నాడు సుబ్బారావు.

తన మొదటిరాత్రి సుందరితో ''క్షమించు సుందరీ... నిన్ను హనీమూన్‌కి ఎక్కడికీ తీసుకెళ్లలేకపోతున్నాను'' అన్నప్పుడు సుందరి తనవంక ప్రేమగా చూసి ''ఛ... అవేమ్మాటలు బావా? తొందరగా ఇల్లుచూసి ఉత్తరం రాయి. కాపురానికొచ్చేస్తాను. నువ్వెక్కడుంటే అక్కడే మనకి హనీమూన్

'' అంది.

ఆ మాటలకి తనెంతో సంతోషించాడు ఆరోజు.

కానీ ఇప్పుడు కాపురానికొచ్చిన రెండోరోజునుంచే వంటా సంసారం అంటూ ఆమెని రొటీన్‌లోకి పడెయ్యడానికి మనసు ఒప్పుకోవడంలేదు. కొంచెం ఖర్చయినా సరే మంచి అనుభవాన్ని ఆమెకి రుచి చూపించాలనుకున్నాడు.

"సుందరీ... ఈ రోజు రాత్రి వంట చెయ్యకు. ఏదైనా హోటల్‌కెళ్ళి భోజనం చేసి వద్దాం" అన్నాడు.

సాయంత్రం ఇద్దరూ కలిసి ఒక ఖరీదైన రెస్టారెంట్‌కి వెళ్లారు. ఓపెన్ గార్డెన్ రెస్టారెంట్ అది.

అలాంటి హోటల్‌ని ఎప్పుడూ చూళ్లేదు సుందరి. ఆ హోటల్‌కి రావడం కన్నా సుబ్బారావుతో రావడం ఆమెకి థ్రిల్లింగ్‌గా వుంది.

ఇద్దరూ ఒక మూలగా వున్న టేబిల్ దగ్గరకు వెళ్లి కూర్చున్నారు.

మరో మూల స్టేజిమీద ఆర్టిస్టులు మ్యూజిక్ ప్రోగ్రాం ఇస్తున్నారు. ఇద్దరూ కొంతసేపు సంగీతాన్ని ఆస్వాదించేరు.

స్టివార్డు వచ్చాడు.

"ఏం తీసుకుందాం?" అన్నాడు సుబ్బారావు మెనూవంక చూస్తూ.

"నీ ఇష్టం" అంది సుందరి. అలాంటి మాటలనేప్పుడు ఆమె పెదాలమీద విరిసే సన్నటి చిరునవ్వు అంటే చాలా ఇష్టం తనకి.

జాగ్రత్తగా చూస్తూ ఒక్కో అయిటెమ్ ఆర్డర్ ఇచ్చేడు. ఆర్డర్ ఇచ్చిన చాలా సేపటికి బేరర్ తీసుకొచ్చి టేబిల్‌మీద అమర్చేడు.

"తీసుకో" అంటూ సుబ్బారావు సుందరి కళ్లలోకి ప్రేమగా చూశాడు.

సరిగ్గా అప్పుడు... అక్కడి వాతావరణం సడెన్‌గా మారిపోయింది వాళ్లు రావడంతో.

## సింహాసావాసం



ఏడు సింహాలతోపాటు ఒక బోనులో ఎవరైనా నివసించాడంటే మనకు ఎంతైనా ఆశ్చర్యం కలుగుతుంది. ఆ ఘనాపాటి మైక్ మాస్టర్ ఫ్లాక్. దక్షిణ ఆఫ్రికాలోని జోహన్స్‌బర్గ్‌లో వున్న ఒక జూలో అతి పెద్ద సింహాలు ఏడింటిని ఓ పెద్ద బోనులో వుంచారు. రికార్డు సృష్టించడం కోసం మైక్ 64 రోజులు ఆ బోనులో సింహాలతో కలిసిమెలిసి వున్నాడు. ఆ రికార్డ్‌వల్ల మైక్ రెండున్నర లక్షల డాలర్లను బహుమతి పొందాడు. ఆ మొత్తంతో జూకోసం 2 గొరిల్లాలను కొన్నాడు.

—కొడిమెల

వచ్చింది పదిమందే అయినా పాతికమంది చేసే హడావిడితో వచ్చేరు వాళ్లు.

అప్పటిదాకా పాడిన క్లాసికల్ మ్యూజిక్ ఆపు చేయించేశారు.

వెస్టర్న్ మ్యూజిక్ కావాలిట వాళ్లకి.

ప్రళయం వస్తున్నట్లుగా డ్రమ్ముల హోరు!

అక్కడికొచ్చేవారంతా ఖరీదైన మనుషులు. డబ్బుని చిత్తుకాగితాల్లా వెదజల్లగలవాళ్లు.

ఆ హడావిడికి సుందరి ఏమైనా ఇబ్బంది పడుతుందేమోనని ఆమెవంక చూశాడు. ఆమె తల వంచుకుని భోజనం చేస్తోంది. తనే గిల్టీగా ఫీలయ్యాడు.

ఆ వచ్చిన వాళ్లకి అన్నీ ముందర క్షణాల్లో అమరిపోయాయి. అంతా గట్టిగా అరుస్తూ గోలగోలగా మాట్లాడుకోసాగారు.

నవ్వులు...

సుబ్బారావుకి ఎందుకో వాళ్లకూడా తమలా కామ్‌గా కూర్చుంటే బావుండునని చాలా బలంగా అనిపించింది.

డ్రింక్స్ తీసుకుని టేబుల్‌మీద పెట్టాడు బేరర్.

ఇద్దరూ నెమ్మదిగా సిప్ చేయసాగారు.

అక్కడ వాళ్లు డ్రింక్ బాటిల్స్‌ని కుదుపుతూ గేస్‌తో పైకి తన్నుకొస్తున్న డ్రింక్స్‌ని ఒకళ్లమీద ఒకళ్లు జల్లుకుంటూ నవ్వుకోసాగారు.

తను ఎంతో ఆలోచించి ఆర్డర్ ఇచ్చిన డ్రింక్స్...

సుందరి తనవైపే చూస్తుండడంతో బలవంతంగా నవ్వేడు సుబ్బారావు.

బేరర్ బిల్ చెల్లించి చిల్లర తేవడానికి ఎందుకో చాలా లేట్ చేశాడు.

ఆ వాతావరణంలో అంత ఖరీదైన డిషెస్‌కూడా సరిగా సహించలేదు సుబ్బారావుకి. వాటికంటే ముందురోజు సుందరి చేసిన మామిడికాయ పప్పు, చారూ ఎంతో బావున్నట్టనిపించాయి.

తిరిగి ఇంటికి వచ్చేటప్పుడు సిటీ బస్‌లో సుందరి ముందునుంచి తను వెనుకనుంచి ఎక్కుతుంటే అనుకున్నాడు.

"కొన్ని కొన్ని అనుభూతుల్ని బాగా డబ్బుంటే కానీ కొనలేం" అని.

ఆ క్షణంలోనే అర్థమైంది సుబ్బారావుకి డబ్బులేకపోతే తను ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్‌తో సుందరిని ఏమాత్రం సుఖపెట్టలేడని.

ఆరోజు రాత్రి పన్నెండు గంటలకి మెలకువొచ్చి చూస్తే గదిలో లైటు వెలుగుతూ కనబడింది సుందరికి. సుబ్బారావు ఏదో చదువుకుంటున్నాడు పడుకునే.

అటు తిరిగి పడుకున్న అతని వీపుచుట్టూ చేతులు వేసి దగ్గరగా హత్తుకుని పడుకుంటూ అతను చదువుతున్న పుస్తకంలోకి తొంగిచూసింది.

'డబ్బు సంపాదించడం ఎలా?' అన్న పుస్తకం అది.

a b a

చాలా కష్టపడి రాశాడు రైటర్ ఆ పుస్తకాన్ని. ప్రపంచంలోని బిలియనీర్లందరూ ఎంతలా కష్టపడి పైకొచ్చేరో రాసేడు. విచిత్రం ఏమిటంటే వాళ్లల్లో అంధరూ ఒకప్పుడు ఫుట్‌పాత్‌మీద బ్రతికినవాళ్లే.

వాళ్లు చేసిన ప్రతిపనీ చదువుతుంటే "అరే ఈ పని వాళ్లు చెయ్యకపోతే మనం

చేసి డబ్బు సంపాదించేవాళ్లమే'' అనిపించేట్టుగా వున్నాయి.

వాళ్లంతా డబ్బెలా సంపాదించారో రాసేదేగానీ మనం ఎలా సంపాదించాలో రాయలేదు.

బహుశా అదే తెలిసివుంటే ఆ రచయిత పుస్తకం రాసి టైం వేస్ట్ చేసి వుండేవాడు కాదేమో? పుస్తకాన్ని నేలకేసి కొట్టాడు చిరాకుగా. సుందరి అతన్ని మౌనంగా గమనిస్తూనే వుంది.

''బావా నేను ఉద్యోగం చేస్తాను'' అంది సుందరి ఆరోజు రాత్రి సుబ్బారావుతో.

'డబ్బు సంపాదించడానికి నేనో మార్గం కనిపెట్టేను చూశావా?' అన్నట్లుంది ఆమె ముఖం.

నెలకి వెయ్యి రూపాయలు వచ్చే ఉద్యోగం ఈ మహానగరంలో సంపాదించడానికి తనెంత కష్టపడ్డాడో సుబ్బారావుకి తెల్సు. అలాంటిది సుందరికి అంత తేలిగ్గా ఉద్యోగం దొరుకుతుందనుకోడు.

అయినా తనకి ఆమెని ఉద్యోగం చేయించడం ఇష్టం లేదు.

''ఎలాగైనా బిజినెస్ చేయాలి'' అన్నాడు పుస్తకం ప్రభావంతో.


''బిజినెస్?'' ఆశ్చర్యంగా చూసింది సుందరి.

''అవును... వ్యాపారం'' అన్నాడు సుబ్బారావు.

''ఏం వ్యాపారం చేద్దాం? నాకు చక్కిలాలు వండడం బాగా వచ్చు. అవి వండి అమ్ముదామా?'' చటుక్కున అంది సుందరి.

''బిజినెస్‌లో నాకేం చేయడం బాగా వచ్చా అన్నది కాదు ముఖ్యం. ఏం చేస్తే నువ్వు బాగా పైకొస్తావన్నది ముఖ్యం. అది ఆలోచించాలి'' తను పుస్తకంలో చదివిన వాక్యాన్ని చెప్పాడు.

''ఏం? చక్కిలాల వ్యాపారం అంటే



నీకు తక్కువగా కనిపిస్తోందా? అందరూ ఇలాగే అనుకుంటారు! మా వూర్లో చక్కిలాల వ్యాపారం చేసి ఒకాయన సినిమాహాలు కట్టాడు తెలుసా?'' అంది సుందరి.

''అతను చక్కిలాల వ్యాపారం చేసి సినిమాహాలు కట్టలేదు. ఎవరికీ తెలియకుండా సైడ్‌గా దొంగనోట్ల వ్యాపారం చేశాడు'' అని చెబ్దామనుకుని సమయంకాదని మానివేశాడు.

''ఏ వ్యాపారం చేయాలన్నా పెట్టుబడి కావాలికదా?'' అంది సుందరి. ''మీకొచ్చే జీతం తిండికే సరిపోతుంది. పెట్టుబడి పెట్టాలంటే ఇంకా డబ్బుసంపాదించాలి!''

మళ్లీ మొదటికే వచ్చినట్లనిపించింది ఇద్దరికీ.

''మీ నాన్నని అడుగు'' అన్లేదు అతను అందరి మగవాళ్లలా.

కారణం... కట్నం కాదుకదా ఐదుపైసలు లాంఛనంకూడా అడగడానికి వీల్లేదు అని ఇరువైపుల పెద్దలూ అప్పటికే వార్నింగ్ ఇచ్చి వున్నారు.

''డబ్బు సంపాదించడానికి నాకు తెలిసిన ఒకే ఒక్క మార్గం మా బామ్మ చెప్పింది'' అంది సుందరి.

''ఏమిటది?'' ఆత్రంగా అడిగాడు సుబ్బారావు.

''పొదుపు చెయ్యడం''

అసహనంగా చూశాడతను ఆమెవంక.

''మనకొచ్చేది ఎంతని దాంట్లో ఇంకా పొదుపు చేస్తాం?''

''ఎందుకు చేయలేం? ఉదాహరణకి నేను వచ్చిన దగ్గరనుంచి రోజూ రాత్రి రెండు మూరల మల్లెపూలని కొంటున్నాను. రెండు మల్లెలంటే నాకిష్టమే... కాని కొంచెం ప్రయత్నించి ఆ ఇష్టాన్ని చంపుకుంటే రోజుకి రూపాయిన్నర ఆదా... నెలకి నలభై ఐదు రూపాయలు ఆదా అవుతాయి. నువ్వు ఆఫీసుకి బస్‌మీద కాకుండా కొంచెం తొందరగా బయలుదేరి సైకిల్‌మీద వెళ్తే బస్‌పాస్‌కి ఖర్చుపెట్టే నూటపాతిక రూపాయలు ఆదా అవుతాయి. ఇవికాక నువ్వు ప్లాట్‌ఫార్మ్‌మీద పుస్తకాలు కొనడం మానేస్తే ...''

చెబుతున్న సుందరి వంక ఆశ్చర్యంగా చూడసాగాడు సుబ్బారావు. ఆరోజు రాత్రి అతనికి తాము బిలియనీర్లయిపోయినట్లు, వంద రూపాయల నోటుమీద ఎక్కి ఆకాశంలో ఎగురుతున్నట్లు కలలొచ్చాయి.

మళ్లీ అదే హోటల్‌కెళ్లి తనూ, సుందరీ అక్కడి డ్రింకులని, ఐస్‌క్రీమ్‌లనీ వాళ్లందరిముందు ఒకరిమీద ఒకరు జల్లుకున్నట్లు కూడా కలగన్నాడు.

a b a

ఆఫీస్‌నుంచి ఇంటికొచ్చి నీరసంగా పక్కమీద వాలిపోయాడు సుబ్బారావు.

''ఏమయిందీ? ఒంట్లో బాగోలేదా?'' ఆదుర్దాగా అడిగింది సుందరి.

''సైకిల్ తొక్కానుగా నీరసంగా వుంది' అన్నాడు సుబ్బారావు.

''ఈ మధ్య తొక్కడం అలవాటయిపోయి అలా వుందేమో? రెండు రోజులు పోతే మళ్లీ మామూలైపోతుందిలే! చిన్నప్పుడు మీ ఊరినుంచి మా ఊరికి సైకిల్‌మీద వచ్చేవాడివి నన్ను చూడాలని... గుర్తులేదా?'' అంది ఆమె నవ్వుతూ.

"ఒక ఆశయాన్ని సాధించాలంటే ఆ మాత్రం అలసట తప్పదు" అంది సుందరి అతని పక్కనే పడుకుంటూ.

ఆమె తలలో మత్తెక్కించే మల్లెల గుభాళింపు లేదు. అతని ఛాతిమీద చెయ్యివేసి మెడవంపులో తల పెట్టుకుని పడుకుంది.

కేవలం అలా హత్తుకుని పడుకోవడమే సరిపోయింది ఆ రాత్రికి.

a b a

నెలరోజులు గడిచాయి. ఆ నెలలో కష్టపడి మూడొందలదాకా పొదుపు చేశారు.

"ఇంకో రెండు మూడు నెలలు పోతే మనం వ్యాపారం గురించి ఆలోచించొచ్చు" ఆనందంగా అన్నాడు సుబ్బారావు.

"బిజినెస్‌లో మనం ఎంత పెట్టుబడి పెడుతున్నాం అన్నదికాదు ముఖ్యం. ఎంత తెలివిగా పెట్టుబడి పెడుతున్నాం అన్నదే ముఖ్యం" ఈసారి బిజినెస్ సూత్రం సుందరి చెప్పింది.

"అంటే?" ఆశ్చర్యంగా చూశాడు సుబ్బారావు.

"ఈ మూడొందలతోనే మనం వ్యాపారం మొదలుపెడదాం" అంది సుందరి.

"ఏం చేస్తావ్? చెక్కిలాలు వేయించడం మొదలుపెడతావా?"

"ఛా... కాదు. మా ఊర్లో చీరలు చవగ్గా దొరుకుతాయి కదా? పుల్లేటికుర్రు చీరలంటే ఇక్కడి వాళ్లకి క్రేజ్. ఈ డబ్బుతో రెండు చీరలు తెప్పించి ఇక్కడ రేటు ఎక్కువేసి చుట్టుపక్కలవాళ్లకి అమ్ముతాను"

సంభ్రమంగా చూశాడు సుబ్బారావు సుందరివంక.

ఆరోజే ఊరికెళ్తున్న తమ ఊరివాళ్లతో తనకని చెప్పి చీరలు తెప్పించుకుంది సుందరి.

ఆ చీరలు అమ్మితే వాలుగొందలు

## పెళ్లికొడుకు

"చదువు పూర్తయ్యాక నీవేం కావాలనుకుంటున్నావురా?" అడిగాడు తండ్రి.

"పెళ్లికొడుకునవుదామని!" అన్నాడు కొడుకు.

—సిరిపిల్లా రశీద్ ఖుషక్ (దోవ్కల్)



వచ్చాయి. సుందరి తెలివితేటలకి ఆశ్చర్యపో యాడు సుబ్బారావు. ఆ డబ్బుతో మళ్లీ చీరలు తెప్పించి అమ్మసాగింది సుందరి. చీరల వ్యాపారంద్వారా సంపాదిస్తున్న డబ్బుని చూస్తుంటే ఆనందంగా, గర్వంగా వుంది సుబ్బారావుకి.

a b a

రెండు నెలలు గడిచాయి.

సుందరి చీరల వ్యాపారం బాగానే సాగుతోంది.

సుబ్బారావుకీమధ్య మోకాళ్ల నొప్పులు తరచూ వస్తున్నాయి. ఎక్కడలేని నీరసం వస్తోంది. తన కోరిక మేరకి సుందరి డబ్బు సంపాదిస్తోంది. కానీ తను ఆమెని సుఖపెట్ట లేకపోతున్నాడే అని ఫీలవసాగాడు.

కాళ్ల నొప్పులకి డాక్టర్ దగ్గరకెళ్లి చూపిం చుకుంటే.

"రొమాటిక్ పెయిన్స్... ఇవి ఒకసారి వస్తే తగ్గడం కష్టం. జాగ్రత్తగా వుండాలి" అంటూ మందులు రాసిచ్చేడు.

"ఎక్కువ స్ట్రెయిన్ అవ్వకండి" అన్నా డు.

"సైకిల్ తొక్కకూడదాండీ?" అని అడిగింది సుందరి.

డాక్టర్ ఆమెవంక విచిత్రంగా చూశాడొ క్క క్షణం.

"తొక్కకూడదు. ఓ రెండురోజులు ఇంట్లో రెస్ట్ తీసుకోండి నీరసంగా వుంటే అన్నాడు"

"ఇవేం రొమాంటిక్ పెయిన్సో బాబూ" అంది వచ్చేస్తుంటే సుందరి.

"రొమాంటిక్ పెయిన్స్ కాదు. రొమా టిక్ పెయిన్స్" నవ్వుతూ సరిదిద్దాడు సుబ్బారావు.

దారిలో మందులు తీసుకున్నారు.

"నువ్వు కష్టపడి సంపాదించిన డబ్బు నా మందులకి ఖర్చు చేయించేస్తున్నానుక దూ?" బాధగా అన్నాడు సుబ్బారావు.

"ఛ... అవేమ్మాటలు బావా? నీ ఆరోగ్యంకన్నా డబ్బులు ముఖ్యమా? అయి నా ఇది నువ్వు సంపాదించిన డబ్బేగా" అంది సుందరి.

"ఇకనుంచి మళ్లీ బస్‌లో ఆఫీస్‌కి వెళ్లాలి. వంద రూపాయలు ఖర్చు"

"ఫర్వాలేదులే!"

సుబ్బారావు ఆఫీస్‌కి రెండురోజులు సెలవు పెట్టాడు. ఆరోజుసాయంత్రం సు బ్బారావు బయటకు వెళ్లి వచ్చేసరికి గదంతా మల్లెపూల వాసన గుప్పుమంటోంది.

"సుందరీ... మల్లెపూలు కొన్నావా?" ఆశ్చర్యంగా అడిగాడు.

"బొండుమల్లెలు నీకిష్టంగా బావా? ఈ ఒక్కరోజుకీ ఏం కాదులే. ఎలాగూ మల్లెపూ ల కాలంకూడా అయిపోవస్తోంది" అంది.

"సుబ్బారావు గబగబా స్నానం చెయ్యసా గాడు.

సుందరి మళ్లీ కొత్తలో అనుభవించిన ఉద్వేగం అనుభవించసాగింది.

భోజనం చేసి ఇద్దరూ పరుపుమీద కూర్చున్నారు. దిండుకిందనుంచి కిళ్లీలు తీసి సుందరికొకటి ఇచ్చాడు సగం కొరికి.

సుందరి కోపంగా చూడబోయింది.

"ప్లీజ్ సుందరీ... ఈ ఒక్కరోజుకేగా?–" బతిమాలుతున్నట్లుగా అన్నాడతను.

సుందరి నవ్వేసింది.

"పడుకుందామా?" అడిగాడు సుబ్బారావు. చాలా రోజుల తర్వాత డబ్బు గురించి కాక అనుభూతి గురించి ఆలోచించడం థ్రిల్లింగ్‌గా వుంది ఇద్దరికీ.

"ఒక్క నిమిషం" అని తన పెట్టెలోంచి పాత డైరీ తీసి ఏదో రాయసాగింది.

"ఏమిటి? ఈ రోజు ఖర్చులా?"

"ఉహూ!" అంది సుందరి పుస్తకంలోంచి తలెత్తకుండానే.

ఆరోజు రాత్రి మల్లెలు వారి శరీరాల క్రింద నాలుగైదుసార్లు మెత్తగా నలిగాక, అలసిపోయిన సుబ్బారావు గుండెలమీద తలానించి పడుకుంటూ అడిగింది సుందరి.

"బావా... డైరీలో ఏం రాశానో అడగవేం?"

"ఏం రాశావు?"

"డబ్బు సంపాదించడంలో ఆనందం వుంది కాదనను. కానీ మిగిలిన ఆనందాలతో పోలిస్తే అది వాటిముందు బలాదూర్. జీవితంలో ఇక దేన్నుంచీ ఆనందం పొందలేకపోతేనే డబ్బు సంపాదించడంద్వారా ఆనందాన్ని పొందాలి" ఆగి, అంది సుందరి.

"బావా డబ్బంటే ఏమిటో తెలుసా?"

"ఏమిటి?" ఆశ్చర్యంగా వింటూ అడిగాడు సుబ్బారావు.

"డబ్బు... అంటే జీవితం మైనస్ అనుభూతి!" అతని చెవుల్లో గుసగుసగా చెబుతూ నిద్రలోకి జారిపోయింది సుందరి.

ఆ తర్వాత రోజు సుబ్బారావు జీవితంలో మొదటిసారిలా తను కొన్న ఒక పుస్తకాన్ని ఫుట్‌పాత్ మీద అమ్మేశాడు కేవలం ముప్పావలాకి!

'డబ్బు సంపాదించడం ఎలా?' అన్న పుస్తకం అది.

## బాండ్ నిగ్రహం



కొత్త జేమ్స్‌బాండ్ హ్యూగ్రాంట్‌ను గొప్ప అదృష్టవంతుడు అనాలి. అతనికి బాండ్ పాత్రతోపాటు తన అందంతో మతిపోగొట్టే హీరోయిన్‌కూడా దొరికింది! ఎలిజబెత్ హర్లే తన వంపులతో, సొంపులతో గ్రాంట్‌కేకాదు ప్రేక్షకులకు కూడా కనువిందు చేస్తుంది. అటువంటి సుందరి పక్కన నిబ్బరంగా నటించగలగడం గొప్ప విషయమని హాలీవుడ్ పండితులు అంటున్నారు. భయంకరమైన ఫైట్లకు, రకరకాల ఆయుధాలకు భయపడని నాను, ఓ సుందరిముందు లొంగిపోతే ఇక జేమ్స్‌బాండ్ గొప్ప ఏముంది? అన్నాడు గ్రాంట్.

—కొడిమెల